




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్-కృష్ణా

మంగళవారం 22 ఏప్రిల్ 2025

పేజీలు 8


మహిళల ఆరోగ్య

# సంరక్షనే లక్ష్యం

- పోషణ్ పఖ్వాడా ద్వారా గర్భిణి స్త్రీలు, బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం
- తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.

**విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** గర్భిణి స్త్రీలు, బాలింతలకు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. 7వ పౌష్టికాహార పక్షోత్సవం (పోషణ్ పఖ్వాడా) సందర్భంగా స్పెషల్ డ్రైవ్

2లో



# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా..

## క్లస్టర్ భవనం

**గత కొన్ని సంవత్సరాలుగా సగంలో ఆగిపోయిన భవనం**

**మద్యం తాగి విధ్వంసం సృష్టిస్తున్న మందుబాబులు**

**భయభ్రాంతులకు గురౌతున్న ప్రజలు**



పెదన,
**మేజర్ న్యూస్ :** పట్టణంలో గల 22వ వార్డులో నిర్మాణం జరుగుతూ గత కొన్ని సంవత్సరాలుగా సగంలో ఆగిపోయి నిరుపయోగంగా ఉన్న క్లస్టర్ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో ఈ భవనం పైన, లోపల చాలామంది మద్యపాన ప్రియులకు నిలయంగా మారింది. మద్యపానం చేసిన కొంతమంది యువకులు మద్యం మత్తులో అక్కడ ఏం చేస్తున్నారో కూడా తెలవని పరిస్థితుల్లో మద్యం సేవించి కాళీ అయిన సీసాలను పగల కొట్టి పెద్ద విధ్వంసం సృష్టిస్తున్నారని చుట్టుపక్కల ప్రజలు వాపోతున్నారు.

ఆ క్లస్టర్ భవనం పక్కనే వృద్ధులకు అన్నదానం చేసే అమ్మ ఫౌండేషన్ ఉంది. ఇటీవల జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ ఆ ఫుడ్ ఫౌండేషన్ లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కానీ పక్కనే నిరుపయోగంగా ఉన్న క్లస్టర్ భవనంలో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడానికి భయపడ్డారు. కనీసం ఆ ఫుడ్ ఫౌండేషన్ నిర్వాహకులు దివ్యాంగులు అవటంతో వారు కూడా భయపడ్డారు.

సాయంత్రం చీకటి పడితే చాలు చాలామంది

మిగతా 2లో

విభిన్న ప్రతిభావంతులకు

# ఆరోగ్య శిబిరాలు

**రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమాజంలో ఇతరుల మాదిరిగానే విభిన్న ప్రతిభావంతులు చాలా గర్వంగా బ్రతకాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్లో పాఠశాల విద్య సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశామని వాళ్లకు ఏ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించడం జరిగిందన్నారు. ఆ మేరకు జిల్లాలో 132 మందికి 212 బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, చక్రాల కుర్చీలు, మూడు చక్రాల వాహనాలు, నడక కర్రలు తదితర ప్రత్యేక పరికరాలు 15,63,218 రూపాయల విలువతో కేంద్ర ప్రభుత్వం తరఫున అలింకో సంస్థ సహకారంతో అందజేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విభిన్న

మిగతా 2లో

# శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత

**సైబర్ నేరాలకు 1930 టోల్ ఫ్రీ తో అడ్డుకట్ట..**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని 1930 టోల్ ఫ్రీతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసి నేరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మహిళల భద్రత కొరకు రూపొందించిన శక్తి యాప్,

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా..

# క్లస్టర్ భవనం





యువకులు తాగుబోతులు అక్కడ చేరి మద్యం సేవిస్తూ, ధూమపానం చేస్తూ ఉండటంతో చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిరుపయోగంగా ఉన్న ఈ భవనం పూర్తిచేయాలని స్థానికులు వేడుకుంటున్నారు. అంతేగాక రాత్రి వేళల్లో దీనిపై పోలీసు అధికారులు దృష్టి సారించి తమకు మేలు చేయాలని వేడుకుంటున్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ఆరోగ్య శిబిరాలు



ప్రతిభావంతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా లబ్ధిపొందిన దివ్యాంగులు తమకు మూడు చక్రాల వాహనాలు అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అధికారి డి టి డబ్ల్యూ ఫణి ధూర్జటి, దివ్యాంగుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షనే లక్ష్యం



(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు గర్భస్త దశ నుంచి రెండేళ్ల వరకు ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి 270 రోజులు, బిడ్డ పుట్టిన నాటి నుండి 730 రోజులు కలిపి 1000 రోజుల పాటు బిడ్డకు సంరక్షణ ఇవ్వాలన్నది పోషణ్ పఖ్వాడా పథక ఉద్దేశంమన్నారు. ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధపెట్టి లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేసుకునేలా మహిళల్లో అవగాహన కల్పించాలన్నారు. మహిళ సంక్షేమం పై ప్రత్యేక శ్రద్ద వహించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995 నుండే మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా సమూహిక సీమంతాల కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల ఆరోగ్యం పరిరక్షణకు అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు.

జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనూరాధ మాట్లాడుతూ పౌష్టికాహారం లోపం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి అవసరమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ద పెట్టాలన్నారు. రక్త హీనత లేకుండా కూరగాయలు ఆకు కూరలు పండ్లు మాంసపుకృత్తులతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటుగా చేసుకోవాలన్నారు. పోషక విలువలు అధికంగా ఉన్న చిరుధాన్యాలను వినియోగించేలా మహిళలకు అవగాహన కల్పించాలని మహిళ శిశు సంక్షేమ అధికారులకు సూచించారు.

అనంతరం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 50 మంది గర్భిణీ స్త్రీలకు గద్దె రామ్మోహన్ దంపతులు స్వయంగా ఒక్కొక్కరికి 1000 రూపాయలు, నూతన వస్త్రాలు పసుపుకుంకుమలు అందజేసి సీమంతాలను



నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ సిడిపివో జి. మంగమ్మ, పిడియాట్రిషన్ డా. రవితేజ హ్యాపి చైల్డ్ డవలెప్‌మెంట్ రిహాబిలిటేషన్ సెంటర్ పిన్సిపాల్ గాయత్రి, టాటా ట్రస్ట్ కో-ఆర్డినేటర్ యం. కిన్నెర, సూపర్‌వైజర్లు షేక్ రెహనాబేగం, సిహెచ్ శ్యామలత, ఎస్ సర్ణకుమారి, వి. మేరిహెలెన్, జె. కవిత, మహిళలు పాల్గొన్నారు.





# శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత

(మొదటిపేజీ తరువాయి)

సైబర్ నేరాల నివారణకు అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహిళల రక్షణ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ శక్తి యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. శక్తి యాప్ సహాయంతో మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్‌ల సహాయం కోరవచ్చునని మహిళల జోలికొచ్చే వారికి తగిన బుద్ధి చెపేందుకు శక్తి యాప్ ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు.

ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ దీనికి భద్రతాపరమైన ఫీచర్లను జోడించి రూపొందించిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ లో వన్ టచ్ బటన్ క్లిక్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తమై సంబంధిత ప్రదేశాన్ని గుర్తించి అక్కడికి చేరుకుంటారన్నారు. దీనిలో లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్ ద్వారా ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కు పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందిస్తారన్నారు. యాప్‌లో ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్ట్ చేయడం, అక్రమ



కార్యకలాపాల గురించి రిపోర్టు చేయడం, పోలీసు అధికారుల వివరాలు, వారి మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, భద్రతతో కూడి ప్రయాణం, అత్యవసర కాంట్రాక్ట్ నంబర్స్ వంటి అత్యాధునిక ఫీచర్స్‌ను ఈ యాప్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. శక్తి యాప్‌ను మొబైల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేలా మహిళలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

సైబర్ నేరగాళ్లు అనేక ఆశ చూపి డబ్బులు కోసం వల వేస్తారన్నారు. డిజిటలైజేషన్ యుగంలో ఆన్లైన్ బ్యాంకింగ్ అవసరాలతో పాటు సైబర్ మోసాల ముప్పు కూడా పెరిగింది అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే 1930 నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరు బ్యాంక్ ఖాతాలో నుంచి అయినా డిజిటల్ వాలెట్లు క్రెడిట్ డెబిట్ కార్డుల ద్వారా మోసపూరితంగా నగదు బదిలీనట్లు తెలిస్తే హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి, ఏదైనా స్కీం గురించి వివరాలు అడిగిన వెంటనే మోసపోకుండా సైబర్ నేరగాళ్ల పన్నాగంగా గుర్తించి తక్షణమే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం, డిఆర్‌డిఏ పిడి ఎవెన్వి నాంచారరావు, సిసిఆర్బి సిఐ కెవి కృష్ణ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలపై పన్నులు మోత భారాన్ని తగ్గించాలి



మచిలీపట్నం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల పై భారాలు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీని మరిచిందని, ఆ హామీని అమలు చేయాలని సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కార్యదర్శి కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంత ప్రజలపై పన్నుల మోత భారాన్ని తగ్గించాలని సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మీడియా మిత్రులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజలపై పన్నుల మోత తప్పడం లేదని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన విలువ ఆధారిత ఆస్తి పన్ను విధానాన్ని ఈ కూటమి ప్రభుత్వం సాగిస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే ప్రజలపై భారాలు తగ్గిస్తామని హామీ ఇచ్చి ఈనాడు హామీని అమలు చేయట్లేదని ఆయన అన్నారు. జిల్లావ్యాప్తంగా గత ఏడాదికన్నా పెరిగిన భారం 12.67 కోట్ల భారాన్ని ప్రజలపై మోపుతుందని అయన అన్నారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 49009 అసెస్మెంట్లకు గాను, 2024,25 సంవత్సరంలో 11.27 కోట్లు ప్రజల భారాన్ని వేసిందని, 25 - 26 సంవత్సరానికి గాను 14.8 కోట్ల భారాన్ని ప్రజలపై రుద్దుతుందని, అంటే సుమారుగా 2కోట్ల 81 యొక్క లక్షల రూపాయల ను ఈ సంవత్సరం మచిలీపట్నం ప్రజలపై అదనపు భారాన్ని కూటమి ప్రభుత్వం వేస్తుందని, ఈ భారాన్ని వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ప్రజలపై అనేక రూపాల్లో భారాలు వేసిందని విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై 15 వేల కోట్ల రూపాయలు భారం వేసిందని, గ్యాస్ సిలిండర్ పై మరో50 రూపాయల భారాన్ని పెంచిందని, అదేవిధంగా ఈనాడు పట్టణ ప్రాంత ప్రజలపై వేసే భారాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మచిలీపట్నం నీ బంగారు బందరుగా తయారు చేస్తామని చెబుతూ స్మశానంగా తయారుచేసిన పరిస్థితి ఉందని, బందర్ లో చిరు వ్యాపారులు సుమారుగా ప్రత్యక్షంగా 3,000 మంది ఉపాధిని కోల్పోయేలాగా కూటమి ప్రభుత్వం తన చర్యలు చేసిందని, పరోక్షంగా 30 వేల కుటుంబాలను ఉపాధి, లేదా నోటి దగ్గర కూడుని తీసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వాన్ని దేనని ఆయన అన్నారు ప్రభుత్వం ఎప్పటికైనా చిరు వ్యాపారుల ఉపాధిని ప్రభుత్వం ఆలోచించి,చిరు వ్యాపారుల యొక్క ఉపాధికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ మచిలీపట్నం ప్రజలకు ప్రతిరోజు త్రాగునీరు అందించాలని, దానికి ఈ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం కనుగొనాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ పట్టాణాల్లో ఆస్తి, కట్టడాల విలువను భారీగా పెంచిందని, దీనివలన నగరాలు పట్నాలలో ఆస్తి పనుల మోత విపరీతంగా మోగుతుందని ఈ యొక్క భారాన్ని ప్రజలపై వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, టి చంద్రపాల్, ఎండి యూనాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృత్తి విద్యాకోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థులు వృత్తి విద్యా కోర్సు నైపుణ్యాల ను నేర్చు కుంటూ దానికి సంబంధించి నైపుణ్య శిక్షణ కై ఇంటెన్షిప్ ప్రోగ్రాంలో భాగంగా స్థానికంగా ఎ1 మార్ట్ లో బిల్లింగ్ విధానం, క్రయవిక్రయాల పర్యవేక్షణ మొదలైన వాటి నిర్వహించారు. అదే విధంగా జై కృష్ణ మోటార్స్, పృధ్వి హోండా షోరూం లో బైకుల అమ్మకాలు పర్యవేక్షణ వివిధ అంశాలపై శిక్షణ పొందారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మెరిట్ సర్టిఫికెట్లను పాఠశాల హెచ్ఎం ద్వారా ఆయా విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో మార్ట్ అధినేత జల్లూరి భరత్ కుమార్, హోండా షోరూం మేనేజర్ రామ్ చరణ్ తేజ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా లైఫ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని భవిష్యత్తులో ఒకరిపై ఆధారపడకుండా వారి భవిష్యత్తు వారు సొంతంగా తీర్చిదిద్దుకోగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వోకేషనల్ ట్రైనర్స్ ఎ.రామయ్య, మొగుల్ అన్వర్, ఎం.సౌజన్య పాల్గొన్నారు.

## పిఠాపురం మల్లాం గ్రామ ఘటనపై డిప్యూటీ సీఎం స్పందించాలి : కృష్ణాజిల్లా మాలమహానాడు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గం మల్లాం అనే గ్రామంలోని మాల పల్లెను సాంఘిక బహిష్కరణ చేసిన సంఘటనపై కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షులు గోవా గోవర్ధన్ మండిపడ్డారు. ఒక చిన్న ఘటనను జీర్ణించుకోలేని అక్కడి ఓసి వర్గం పెద్దలు ఒక మాల పల్లెను మొత్తాన్ని సాంఘిక బహిష్కరణ చేసి మాల కులస్తులకు ఏ విధమైన ఆహార పదార్థాలు అమ్మరాదని, వారికి ఏ విషయంలోనూ సహకరించరాదని, సాంఘిక బహిష్కరణకు ఆదేశించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీనికి పూర్తి బాధ్యత అక్కడ నుండి ఎన్నికైనటువంటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వహించాలని కోరారు. దోషులు ఎంతటి వారైనా సత్వరమే చట్టపకారం అరెస్టు చేయాలని గ్రామంలో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు సిట్టింగ్ జడ్జితో సామాజిక న్యాయ సమీక్ష నిర్వహించాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో అక్కడ పోలీసులు ఎలాంటి అలసత్వం వహించిన రాష్ట్రవ్యాప్తంగా చలో మల్లాం గ్రామం పిలుపునివ్వడం జరుగుతుందని దానికి పూర్తి బాధ్యత వారే వహించాల్సి వస్తుందని తెలిపారు.



## నేడు చారిత్రక వారసత్వ స్మరణను జయప్రదం చేయండి

ఘంటసాల, మేజర్ న్యూస్: ఘంటసాలలో సోమవారం జరిగే చారిత్రక వారసత్వ స్మరణ కార్యక్రమాన్నిఅందరూ జయప్రదం చేయాలని ప్రవాస భారతీయుడు గుర్రపాటి రంగనాథ బాబు తెలిపారు. ఆదివారం జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకృష్ణ, ఘంటసాల లోని యు.వి.ఆర్. గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు, ఉపాధ్యాయునులతో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ 1967 ఏప్రియల్ 21న మధుర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు ఘంటసాల గ్రామం విచ్చేసి మూడు గంటల పాటు కచేరి నిర్వహించారని ఆ రోజును పురస్కరించుకొని సోమవారం గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రముఖులు ప్రదర్శన నిర్వహిస్తారని తెలిపారు ఈ ప్రదర్శనకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మొదట ప్రముఖ రేడియో కళాకారుడు బలే వెంకటేశ్వరరావు ను ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథ బాబు సత్కరించారు.

## గోగినేని పాలెం అగ్నిప్రమాదం

### నాలుగు ఎకరాల వరిగడ్డి దగ్ధం



ఘంటసాల, మేజర్ న్యూస్: ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు ఎకరాల వరిగడ్డి దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు గోగినేని పాలెం గ్రామానికి చెందిన కుంపటి వెంకటేశ్వరరావు నాలుగు ఎకరాల వరిగడ్డి వాముకు మధ్యాహ్నం ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నం చేస్తూ మొవ్వ ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. మొవ్వ ఫైర్ ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 60 వేలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

## కేఎఫ్‌సీ కొత్త విలువైన ఆఫర్‌తో ఎపిక్ రుచి, ఎపిక్ సేవింగ్స్




విజయవాడ మేజర్ న్యూస్ : కేఎఫ్‌సీ ఎపిక్ ఆఫర్‌తో మళ్లీ వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ఫ్యాన్స్ సరికొత్త ఎపిక్ సేవర్‌లతో కేఎఫ్‌సీ ఇష్టమైన వాటిని ఆస్వాదించవచ్చు. చక్కని ఫింగర్ లికింగ్ చికెన్ 9 పీస్‌లను రూ.299 ధరకే పొందవచ్చు. నమ్మశక్యం కాని ధరకు ఏడు చికెన్ స్ట్రిప్స్ బోన్‌లెస్ చికెన్ స్ట్రిప్స్, రెండు క్రంచీ, జ్యూసి హాట్ అండ్ క్రిస్పీ చికెన్ పీస్‌లు లభిస్తాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లోని 150 పైగా కేఎఫ్‌సీ రెస్టారెంట్లలో డైన్-ఇన్ కోసం ఈ పరిమిత కాల ఆఫర్ చెల్లుబాటు అవుతుంది.

## ఉపాధ్యాయ పోస్టులను ఆదర్శంగా హేతుబద్ధీకరించాలి

### ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం..

విజయవాడ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ ప్రతిపాదనలు ఆదర్శంగా రూపొందించి విద్యార్థులకు మేలు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబు రాజేంద్రప్రసాద్,ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు కోరారు. ఉన్నత పాఠశాలల్లోని బేసిక్ ప్రాథమిక పాఠశాలలో, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కేటాయింపు ఆదర్శవంతంగా ఉందని వీటినే అన్ని రకాల ప్రాథమిక పాఠశాలలకు వర్తింపచేయాలని కోరారు.ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఎస్జీటీల తోపాటు స్కూల్ అసిస్టెంట్లను కూడా నియమించి ఉన్నత తరగతి విద్యార్థులకు విద్యాబోధన అందించవలసినదని తెలియజేశారు.ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఎస్జీటిలకు పదోన్నతి కల్పించాలని స్కూల్ అసిస్టెంట్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా నియమించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఫౌండేషనల్, బేసిక్ ఫౌండేషన్ పాఠశాలల్లో 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించడం వల్ల ప్రాథమిక దశలోనే నాణ్యమైన విద్యకు విద్యార్థులు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఉపాధ్యాయ పోస్టుల హేతుబద్ధీకరణ శాస్త్రీయంగాను. ఆదర్శవంతంగానూ జరిపి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మేలు చేసేదిలా ఉండాలని కోరారు. ఈ మేరకు కమిషనర్ పాఠశాల విద్యాశాఖ వారికి వినతి పత్రం పంపినట్లు తెలియజేశారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరికి సత్కారం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : అవనిగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి ఎంపికైన కొల్లూరి వెంకటేశ్వరరావును నీలా అహరోన్ రాజు మాస్టర్ సారధ్యంలో 8 వార్డు సి బి సి ఎం సి పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలో కొల్లూరు సేవలను గుర్తించి చైర్మన్ పదవిని ఇప్పించిన శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయవరపు నరసింహారాజు, కర్ర సుధాకర్, పైడిపాముల రాజశేఖర్, కొల్లూరి రాజశేఖర్, ధీకొల్ల భాస్కరరావు, మద్దాల శేషగిరి, నాగమల్లేశ్వరరావు, నలకుర్తి ప్రేమప్రసాద్, కైతేపల్లి రాజేశ్వరరావు, కైదేపల్లి కృష్ణారావు, గుంటూరు పుష్పమనరాజు, ప్రభుదాసు, బందిల రాజారావు, కైతే పల్లి సురేష్, కొల్లూరి లంకేశ్వరరావు, బందెల శ్రీనివాసరావు, చింతా నాగరాజు, నలుకుర్తి ప్రసన్నకుమార్, నలుకుర్తి రాము, బందిల రాజమోహన్రావు, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.

## వరసిద్ధి వినాయకుని పూజలలో ఎమ్మెల్యే



నందిగామ ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొత్త కంచల గ్రామంలో గల శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తజన బృందం గ్రామస్తులు, కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అర్చకులు ఎమ్మెల్యేను సాధారణంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేస్తున్న రామానుజమ్మకు సత్కారం



**పామర్రు ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీసు న బార్డినేటంగా పనిచేస్తున్న ఆర్.రామానుజమ్మ పదవీ విరమణ సందర్భంగా ఆమెకు ఘన సత్కారం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పెదపారుపూడి-పామర్రు యూనిట్ ఆధ్వర్యంలో ఆమెను సోమవారం సత్కరించారు. యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కొలుసు యేసు బాబు, ఎం. విజయకుమార్, కోశాధికారి జి.శివనాగమణి, ఉపాధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్, బి.చంద్రశేఖర్, కె.విజయ కుమార్, సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెను ఘనంగా సత్కరించారు. ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ కాలంలో పలు ప్రాంతాల్లో పనిచేసి ఆయా ప్రాంత అధికారుల, ఉపాధ్యాయుల మన్ననలు పొందిన రామానుజమ్మ ఆదర్శప్రాయురాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. పామర్రు మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగంలో చేరిన ఆమె సుదీర్ఘకాలం అక్కడే తన సేవలను అందించారు. అనంతరం నిడుమోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చివరిగా 2018 నుండి పామర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఆమె పదవి విరమణ చేశారు.

## రైతుల మన్ననలు పొందాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కొల్లూరు వెంకటేశ్వరరావును రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొమ్మినేని ఉమామహేశ్వరరావు దుశ్శాలువా తో ఘనంగా సత్కరించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొల్లూరుని కొమ్మినేని ఘనంగా సత్కరించి డివిసియంలో రైతాంగానికి ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు రిటైర్డ్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత రాజకీయ వేత్త అంబటి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గల్లీ నుండి ఢిల్లీ దాకా రాజకీయంగా ఎదిగిన మహోన్నత వ్యక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు నిరాడంబర జీవితానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అంబటి బ్రాహ్మణయ్య అని పలువురు పేర్కొన్నారు. స్వర్గీయ అంబటి 12వ వర్ధంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబటి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పంచాయతీ ప్రెసిడెంట్ గా,సమితి అధ్యక్షులుగా, ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మాజీ శాసనసభ్యులు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా నిరాడంబర జీవితానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అమ్మడి బ్రాహ్మణయ్య రాజకీయాల్లో ముక్కుసూటిగా ఉంటూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి ఆయన వంతు అహర్నిశలు కృషి చేసి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించిన నాయకులు బ్రాహ్మణయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ బాలవర్దన్ రావు, మండలి రామ్మోహన్రావు పోతబోయిన శ్రీనివాసరావు అప్పికట్ల రవీంద్రబాబు, సాంబశివరావు, కోకిలగడ్డ జాన్ విల్సన్, బాబావలి, కంచర్ల ఆనంద్, కొప్పనాతి వెంకటేశ్వరరావు, పాండురంగారావు, కోట సాయి, అద్దంకి రవి, గోసాల బాల కోటేశ్వరరావు తో పాటు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి..



### 27వ డివిజన్ కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, కూటమి ప్రభుత్వం ఆ దిశగానే అడుగులు వేస్తోందని, 27వ డివిజన్ కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము అన్నారు. స్థానిక జార్జ్ కార నేషన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్లే స్కూల్ ను జిల్లా అధికారులతోనూ, మండల అధికారులతో కలిసి ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తజల్లు నాగ రాము (రాళ్ల కొట్టు రాము) మాట్లాడుతూ జార్జ్ కారనేషన్ ఉన్నత పాఠశాల స్థాపించి 115 సంవత్సరాలు అవుతోందని, ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో ఎందరో విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాలలో ఉన్నారని, అలాంటి పాఠశాలలో 2025 విద్యా సంవత్సరం నుండి ప్లే స్కూల్ ఏర్పాటు చేయడం, నేటి తరం తల్లిదండ్రుల అభిరుచుల మేరకు ఉచిత ఎల్కేజీ, యూకేజీ లను కూడా నెలకొల్పడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నార ని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి నగర అభివృద్ధికి విశిష్ట కృషి చేస్తున్నారన్నారు. తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థినేనని సగర్వంగా తెలిపారు. దాదాపు 500 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో, చక్కని వసతులతో పాటు, బోధనా సామర్థ్యం గల ఉపాధ్యాయులు కూడా ఉన్నారన్నారు.కార్పొరేట్ పాఠశాలలను విడనాడి ప్రభుత్వ పాఠశాలలను బలపరచవలసిన ఆవశ్యకత మన ముందు ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల దశ,దిశ మార్చేది చదువేనని, ఉన్న స్థితి నుండి నుండి, ఉన్నత స్థితికి తీసుకువెళ్లే విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని హితవు పలికారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు, గేమ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ పాఠశాల లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అన్నారు. కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆశ, ఆశయం చాలా అవసరమని దురాశ మాత్రం ఉండకూడదని అన్నారు. ఒక మంచి పని కష్టపడి కాకుండా ఇష్టపడి చేయాలనే సత్ సంకల్పం, సదాశయం, నిబద్ధత, పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఉండడం వల్లే చిత్రపు సీతాదేవి, ప్లే స్కూల్ నిమిత్తం 1,40,000 రూపాయలు స్వంత నిధులు ఖర్చు చేయడం జరిగిందని ఇది ఆవిడ ఉదారతకు నిదర్శనమన్నారు. ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి, పదవీ విరమణ అనంతరం పాఠశాల ప్రెసిడెంట్ గా ఆవిడ చేస్తున్న కృషి అనన్య సామాన్యం అన్నారు. బాల బాలికలలో చిన్నతనం నుండి ఆట,పాట,మాట ద్వారా కృత్యాధార బోధన తమ పాఠశాలలో నేర్పించాలనే సదాశయంతో సీతాదేవి ముందడుగులు వే యడం శుభపరిణామం అన్నారు. పేద ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాం తంలో పాఠశాలతో బాటు సమాంతరంగా ఉచిత ప్లే స్కూల్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ తదితరాలు అందించడం జరుగుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించాలని, డిఇఓ అన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వి రమణ చొరవతో 2009-10 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల దాతృత్వంతో 42,000 రూపాయల సైకిల్ షెడ్డు ఆడపిల్లలకు ఏర్పాటు చేయించడం అభినందించదగ్గ విషయం అన్నారు.అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల, ప్లే స్కూల్ ఏర్పాటులో చేసిన కృషిని, పాఠశాల అభివృద్ధికై పడుతున్న తపనను, మెచ్చుకొని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, డివైఈవో శేఖర్ సింగ్, ఎంఈఓ లు ఎం. దుర్గాప్రసాద్, గురు ప్రసాద్, పెడన ఎంఈఓ వై హరనాథ్, 26 వ వార్డు ఇంచార్జ్ ప్రసాద్, టిడిపి నాయకులు అజీమ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గన్నవరంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన




**గన్నవరం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం లోని మలాం లో దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయడానికి నిరసనగా సోమవారం గన్నవరంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో నిలబడి దళితులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. అభివృద్ధి చెందుతున్న సమాజంలో ఇంకా దళితుల ఎడల చిన్న చూపు, కుల బహిష్కరణలు వంటి కార్యక్రమాలు జరగడం సిగ్గుచేటు అని కెవిపిఎస్ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం లో దళితుల బహిష్కరణ జరగడం, దానికి ఆయన బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని దళితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. దళితుల ఎడల కుల వివక్షతతో వ్యవహరించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళం రాంబాబు, ఏసుదాసు, ఆంథోని, గుండి మెడ ఉదయ భాస్కర్ రావు, మిరప నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు మంచి చెడులను కూడా నేర్పించాలి

### గన్నవరం సిఐ బివి శివప్రసాద్




**గన్నవరం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు ఏది మంచి, ఏది చెడు అనే విషయాలు కూడా వారికి నేర్పించాలని, నైతిక విలువలను వారికి తెలియజేయాలని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి శివప్రసాద్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కోరారు. ఆయన ముస్తాబాద నవభారత్ హై స్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు ఎక్స్ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ లో కూడా పాల్గొనాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. లయన్స్ జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నవభారత్ హైస్కూల్‌లో చదువుతోపాటు సమాజ హితం కోసం అనేక కార్యక్రమాలు చేస్తారని దానికి ఉదాహరణ గత సంవత్సరం వరదలు సంభవించినప్పుడు తల్లిదండ్రుల సహాయంతో వరద ప్రభావిత ప్రాంతాలలోని విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, ఆహార పొట్లాలు అందించడం, పాడేరు గిరిజన ప్రాంతాలలో నూతన దుస్తులను గిరిజనులకు అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయి. వి సి ఎస్ అండ్ టి ఏ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు వారి సర్వతో ముఖ అభివృద్ధికి పాటుపడే పాఠశాలలో చేర్పించాలని, వారిని ప్రేమతో చూడాలి కానీ గారాబం చేయరాదని తల్లిదండ్రులకు సూచించారు.

కిడ్స్ కాన్వకేషన్ అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ విశేషంగా అలరించాయి.. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం, పరమానందయ్య శిష్యుల కథ స్కిట్, కాంతార నృత్యం అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్, గవర్నింగ్ బాడీ సభ్యులు ఆరుమళ్ళ మోహన్ రెడ్డి, సింగ్ నగర్ డివిజన్ అధ్యక్షులు గుండె స్లీబా, పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ జాకీర సూల్తానా, మేకల కోటేశ్వరావు, సాంబశివరావు, అరుమళ్ళ కనకదుర్గ, తాళ్లూరి లక్ష్మి, ఉషారాణి, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువుల తాగునీటి అవసరాలకు నీటి తొట్టెల నిర్మాణం






**పమిడిముక్కల ఏప్రిల్ 21 మేజర్ న్యూస్:** వేసవికాలంలో పశువులు తాగునీటి ఎద్దడికి గురికాకుండా ఉండేందుకు, వాటి దాహార్తిని తీర్చే లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు గ్రామాలలో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పమిడి ముక్కల మండలంలోని ఐదు గ్రామాలలో ఈ నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎండిఓ వెంకటేశ్వ రరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కె.లక్ష్మీరెడ్డి తెలి పారు. మండల పరిధిలోని గురజాడ, హనుమం తపురం గ్రామాల్లో ఇప్పటికే వీటి నిర్మాణం పూర్తికాగా వీరంకి, ఐనంపూడి గ్రామాలలో నిర్మాణంలో ఉన్నట్టు చెప్పారు. చోరగుడి గ్రామంలో వీటి నిర్మాణానికి అవసరమైన స్థల గుర్తింపు జరిగిందని రెండు రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఒక్కొక్క నీటి తొట్టి నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 39 వేల రూపాయల అంచనాలతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరు చేశారని అన్నారు. ఇందులో 33,630 రూపాయ లు మెటీరియల్ ఖర్చులకు, 1200 రూపాయలు కూలీల వేతనాలకు వినియోగించవలసి ఉంద న్నారు. మిగిలిన నగదును పెయింటింగ, ఇతర ఖర్చులకు వినియోగించాల్సి ఉందని తెలిపారు. మరో మూడు నాలుగు రోజుల్లో అన్ని నీటి తొట్టెలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వివరించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**సిఐ పి.వెంకటేశ్వర్లు**

**జగ్గయ్యపేట ఏప్రిల్ 21 మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను అనేక మాధ్యమాల ద్వారా ప్రలోభాల గురిచేసి వారి నుండి డబ్బులు కాజేయడం జరుగుతుందని కనుక సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కమీషనర్ ఉత్తరుల మేరకు నందిగామ ఏసిపి ఆదేశాలతో నియోజకవర్గంలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు బ్యాంకుల ద్వారానే ఎక్కువగా జరుగుతూ ఉండటం వలన బ్యాంకుల సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ బ్యాంకులు ద్వారా జరిగే ఆర్థిక నేరాలను అరికట్టాలని బ్యాంక్ అధికారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలు చేశారు. జిల్లా పోలీసు అధికారులు ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు చేయడం జరిగిందని అయినప్పటికీ సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతూనే ఉన్నాయని సైబర్ నేరాలను పూర్తిగా నియంత్రించాలి అంటే బ్యాంకుల సహకారం తప్పనిసరిగా ఉండాలని కోరారు. బ్యాంకుల్లో జరిగే లావాదేవీలకు బ్యాంక్ అధికారులు బ్యాంకుకు వచ్చిన ప్రజల ప్రవర్తనను అవగాహన చేసుకుని వారి లావాదేవీల వివరాలను తెలుసుకొని అప్పుడు మాత్రమే నగదు బదిలీ చేసే విధంగా సూచన చేయాలని కోరారు. బ్యాంక్ అధికారులు బాధ్యతగా పనిచేస్తే తప్పకుండా సైబర్ నేరాలు కొంతవరకు అదుపు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రజలు కూడా అపరిచితుల నుండి వచ్చే వివిధ రకాల కాల్స్ ద్వారా జాగ్రత్తగా ఉండాలని వారు చెప్పే మోసపూరిత మాట లకు మోసపోవద్దని అనుమాని తుల నుండి ఏదైనా అనుమానం కలిగినట్లయితే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల ప్రలోభాలకు భయపడకుండా మెలుకువగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలి పారు. బ్యాంకులో జరిగే మోసాలకు బ్యాంకు అధికారులను బాధ్యులను చేయ డం జరుగుతుందని కనుక బ్యాంక్ అధికారులు కూడా తప్పనిసరిగా నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు కూడా అవగాహన కలిగి సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యా యంలో జగ్గయ్యపేట సబ్ ఇన్స్పెక్టర్ జి రాజు చిల్లకల్లు సబ్ ఇన్స్పెక్టర్ టి.సూ ర్య శ్రీనివాస్ పోలీస్ ఇబ్బంది బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లోటి గ్లోబల్ స్కూల్ నందిగామలో ప్రారంభించడం హర్షదాయకం







**నందిగామ, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:** పల్లోటి గ్లోబల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిషప్ జోసెఫ్ రాజారావు, రీజనల్ రియాక్టర్ బాలాజీ, ప్రిన్సిపల్ అండ్ కర స్పాండెంట్ జోజి రెడ్డి కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఇటువంటి విద్యాసంస్థలు మన ప్రాం తంలో ప్రారంభించడం నిజంగా ధైర్య సాహసాలతో కూడుకున్నదని నందిగా మ రూరల్ ఏరియా ప్రాంతంలో ఇటువంటి విద్యా సంస్థల ఏర్పాటు నిజంగా సంతోషదాయకమని పల్లోటి గ్లోబల్ స్కూల్ ఉదయ కృష్ణ జిల్లాలో నందిగామ లో కాకుండా పెడనలో ఉన్నదని, 28 దేశాలలో పల్లోటి గ్లోబల్ స్కూల్ విస్త రించి ఉందని అటువంటి ప్రత్యేకతలతో కూడిన విద్యాసంస్థ నందిగామలో ఏర్పాటు చేయటం ఇక్కడి విద్యార్థులకు గొప్పవరమని తెలియజేస్తూ పల్లోటి గ్లోబల్ స్కూల్ యాజమాన్యమునకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## కెయూ లో ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్ పో

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ప్రాజెక్ట్ ఎక్స్ పో నిర్వహించడం అభినందనీయం అని జరిగిందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ అభినం దించారు. ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యార్థుల చివరి సెమిస్టర్ ప్రాజెక్టు వర్క్ లో భాగంగా సోమవారం ప్రాజెక్టు ఎక్స్ పో ఏర్పాటు చేశారు. వర్సిటీలోని అధికారులకు, విద్యార్థులకు తమ తమ ప్రాజెక్టులను వివరించే కార్యక్రమం ప్రతి ఏడాది ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఆనవాయితీగా జరుగుతూ వస్తుంది...దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ఎక్స్పో ను ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రారంభించి క్షుణ్ణంగా పరిశీలించి ప్రాజెక్ట్ ఫలితాలను చూసి దానికి సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వాళ్లలో ఉన్న ప్రతిభను, కొనియాడారు. ఇలాగే మును ముందు కొనసాగించి మేధో శక్తిని పెంపొందించుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.వి. బసవేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కళాశాల డీన్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి ఆచార్య వై. కె. సుందర కృష్ణ, ప్రిన్సిపల్ డా. ఆర్. విజయ కుమారి, ఇతర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు

## సహకారం అందించాలి

**పీ బి సాల్మన్ రాజు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాల లలో మొ దటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభం అయిన సందర్భం గా సోమవారం స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మచిలీపట్నం అర్బన్, రూరల్ ప్రధానోపాధ్యాయుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి బి సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల ల్లో నైపుణ్యం కలిగిన విద్య బోధనా, అర్హత కలిగిన అధ్యాపకులు ఉండడం వలన ఫలితాలు అద్భుతం గా వస్తున్నాయ్ అని అన్నారు. ప్రభుత్వ కళాశాల లో విద్యార్థులు అందరికి ఉచితంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, రికార్డు లు, బ్యాగ్ లు మధ్యాహ్నం ఉచితంగా భోజనం సదుపాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు ఈ విద్యా సంవత్సరం నుండి ఎంసెట్ మెటీరియల్ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రభుత్వ కళాశాల ల్లో ప్రవేశాలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని అయన కోరారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సుందరలక్ష్మి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సాధారణ తనిఖీల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ ప్రాం గణంలో ఉన్న ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌనుకు ఉన్న సీలును,అక్కడ ఏ ర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలిం చి రిజిస్టర్లో సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కల క్టర్ సూచించారు. కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## రామచంద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్నారై రంగనాథ బాబు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మన ఘంటసాల డాట్ నెట్ నిర్వాహకులు, రచయిత, ఎన్నారై వేమూ రి రాజేష్ను ప్రభాస భారతీయులు గొర్రెపాటి రంగనాథ బాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకృష్ణలతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఎన్ ఆర్ఐ రాజేష్ తండ్రి రామచంద్రరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందా రు. రామచంద్రరావు అనారోగ్య కారణాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు.



## ప్రమాదానికి గురైన మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట,ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** వత్సవాయి మండలం, భీమవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కొత్తా వైకుంఠరావు వారి సతీమణి కలిసి బైక్ మీద భీమవరం నుండి బయలుదేరి బాణాపురం వెళుతుండగా మార్గమధ్యంలో మక్కపేట, గోపినేనిపాలెం మధ్య లో ఆటో, బైకు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాల పాలైన వారిని స్థానికుల సహాయంతో జగ్గయ్యపేట లోని స్మైల్ హాస్పిటల్‌లో చేర్పించారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)హుటా హుటిన హాస్పిటల్ కి చేరుకొని వైకుంఠరావుని, వారి సతీమణిని పరామర్శించి, డాక్టర్లను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవనోపాధి మార్గాలు కూటమితో బలోపేతం

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**కోడూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత పేదల జీవనోపాధి మార్గాలను కూటమి ప్రభుత్వం బలోపేతం చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం కోడూరు మండలం రామ కృష్ణాపురం శివారు ఊటగుండంలో పల్లె పండుగ 2025-26 కార్యక్రమం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.38,551లతో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను ప్రారంభించారు. రామకృష్ణాపురంలో ఉపాధి నిధులు రూ.2,30,000తో లబ్ధిదారుడు గొరిపర్తి శ్రీనివాసరావు నిర్మించుకున్న మినీ గోకులంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులకు ప్రోత్సాహం అందించేందుకు గేదెలు, గొర్రెలు, మేకల పోషకుల కోసం ఇప్పటికే అనేక మినీ గోకులాలు నిర్మించినట్లు తెలిపారు. దీంతోపాటు తీర గ్రామాల్లో మూగ జీవాల దాహం తీర్చేందుకు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహారము తప్పనిసరిగా తీసుకోవాలి

### గన్నవరం ఎండిఓ టి. స్వర్ణలత



**గన్నవరం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు పోషకాహారము తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని ఎండిఓ టి స్వర్ణలత అన్నారు. సోమవారం గన్నవరం వెలుగు కార్యాలయంలో పోషకాహారము పక్వాడ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ లు పోషకాహారం నా హక్కు నా బాధ్యత అంటే ప్రభుత్వం నుండి తీసుకొనటం ఆహారం సక్రమంగా వినియోగించుకుని సమాజానికి మంచి బేబీని ఇచ్చినట్లు అవుతుందన్నారు. జడ్పిటిసి సభ్యులు అన్నవరపు ఎలిజిబెత్ రాణి మాట్లాడుతూ.. పూర్వకాలం పెద్దలు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చే వాళ్ళని వాటిని గర్భిణీలు పాటించక పోవటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. సి డిపో వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. పోషకాహారం యాప్ ఉందని యాప్ లో ఏఎన్ఎం సర్టిఫికేట్ నెంబరు తీసుకొని గర్భవతులు యాప్ లో నేరుగా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరావు, ఎంఈఓ కమల కుమారి, ఏపీఓ అంగన్వాడి సూపర్వైజర్ నాగ పద్మావతి, అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# గన్నవరంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** గన్నవరం పట్టణంలోని డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. గన్నవరం శాసనసభ్యుని కార్యాలయంలో గన్నవరం మండల అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరంలో డ్రైనేజీ సమస్య మొత్తానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. క్లోజ్డ్ సీసీ డ్రైన్స్ నిర్మాణానికి ఎస్టిమేట్స్ తయారు చేయాలని ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే కార్యక్రమం లో భాగంగా గ్రీనరీ, డ్రైన్స్,, రోడ్ల అభివృద్ధికి త్వరితగతంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నవరం గ్రామం అంతా పర్యటించి హైవే నుండి గ్రామంలోకి రోడ్లు అనుసంధానం, హైవేకి ఇరువైపులా ఉన్న డ్రైన్స్ శుభ్రం చేయించి, గ్రీనరీ ఏర్పాటు చేసి గన్నవరం మోడల్ పంచాయతీ అయ్యేలాగా అధికారులు కలసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. గన్నవరం గ్రామంలో విధులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను యార్లగడ్డ ఆదేశించారు. గన్నవరం గ్రామం పై పూర్తి అవగాహన కలిగిన పదవీవిరమణ చేసిన ఈ ఈ అక్కినేని వెంకటేశ్వరరావు, సమాజసేవకులు విజయ్ కుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి ఎండివో స్వర్ణలత, తహసీల్దార్ శివయ్య, గ్రామీణ నీటిసరఫరా అధికారులు, రెవెన్యూ అధికారులు, గన్నవరం పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## బోలెం రామారావుకు విక్కుర్తి సన్మానం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఉగాది, అంబేద్కర్ జయంతి సందర్భంగా జీసీఎస్ వల్లూరు ఫౌండేషన్ వారిచే బంగారు నంది అవార్డు పొందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు బోలెం రామారావును పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. స్థానిక విజయనగర్ కాలనీలోని రామారావు స్వగృహంలో ఆయనను దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, బర్మా శ్రీనివాసరావు, పిట్టి రాంబాబు, మోహనరావు, బోలెం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గిరి కుటుంబ సభ్యుల పరామర్శించిన విప్ సౌమ్య



నందిగామ ఏప్రిల్ 21, మేజర్ న్యూస్,బిపట్టణ శివారు హనుమంతపాలెం గ్రామంలో సోమవారం నాడు రాటకొండ వెంకటగిరి పెద్దకర్మ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గిరి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. గిరి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని సౌమ్య తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాటకొండ చంద్రం, రాటకొండ వెంకటరావు, యార్లగడ్డ కిషోర్, రాటకొండ బ్రదర్స్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందించా




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించడం నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించడంతో పాటు, వాటికి శాశ్వత పరిష్కారం కనుగొనడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 13, ఇంజనీరింగ్ 3 , రెవెన్యూ సంబంధించినవి 3, మొత్తం కలిపి 19 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించం..



**అర్జీల పరిష్కారంలో జవాబుదారితనం అవసరం..**

**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 162 అర్జీలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ మేజర్ న్యూస్ :** అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించబోమని జవాబుదారితనంతో ఆర్జీలను పరిష్కరించాలన్న ప్రభుత్వ లక్ష్యాలను నేరవేర్చేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి 162 అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు వారి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ఎండలను సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నార న్నారు. వారి ఆశలను ఒమ్ము చేయకుండా జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలన్న ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదని అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 63, పోలీస్ శాఖకు 26, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు 14, సర్వే 8, విద్య 7, ఉపాధి కల్పన 6, పంచాయతీరాజ్ 4, వైద్య 4, విద్యుత్ 3, జలవనరులు 3, ఆర్‌డబ్ల్యుఎస్ 3, బిసి వెల్ఫేర్ 3, పౌరసరఫరాలు3, దేవాదాయ 2, మార్కెటింగ్ 2, రిజిస్టేషన్ 2, హౌసింగ్, స్కిల్ డవలంప్‌మెంట్, విభిన్న ప్రతిభావంతులు, ఎక్సైజ్, మెప్మా, వ్యవసాయం, కోఆపరేటివ్, కార్మిక శాఖలకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో



కలిపి మొత్తం 162 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అర్జీల స్వీకరణలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వి నాంచారరావు గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యం..





## ప్రభుత్వం కల్పించే సహకారాన్ని అందిపుచ్చుకోవాలి..

### దివ్యాంగులకు ల్యాబ్ టాప్‌లను అందజేసిన కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి సంక్షేమమే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న సహారాన్ని జీవితంలో ఉన్నత శికరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆరుగురు దివ్యాంగ విద్యార్థులకు కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ల్యాబ్ టాప్‌లు, వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దివ్యాంగ విద్యార్థులు అవసరమైన ఉపకరాణాలను అందించి విద్యారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఆరుగురు డిగ్రీ విద్యార్థులకు ఒక్కొక్కరికి 35 వేల రూపాయల విలువగల ఆరు ల్యాప్ టాప్‌లను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. వీరితో పాటు వినికిడిలోపంగల విద్యార్థికి 3,500 రూపాయల విలువగల వినికిడి యంత్రాని అందజేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల అవసరాలను గుర్తించి, వారి ఎదుగుదలకు చేయూతనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సమగ్ర, సుస్థిర భవిష్యత్తు కోసం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి విభిన్న ప్రతిభావంతుల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ తెలిపారు. ల్యాప్ టాప్ పంపిణీ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామరాజు, డిఆర్‌డిఏ పిడి ఏఎన్‌వి నాంచారరావు, వివిధ శాఖల అధికారులు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాల కల్పన

### శిక్షణా కాలంలో భోజన, వసతి, యూనిఫామ్ అందజేత



### రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల పండుగ

### సీడాప్ ఛైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి

**విజయవాడ, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ అందించటంతోపాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సీడాప్ ఛైర్మన్ గుణపాటి దీపక్ రెడ్డి ఒక ప్రకటనలో సోమవారం తెలియజేశారు.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణను అందిస్తున్నామన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో వారికి ఉచితంగా భోజనంతోపాటు వసతి, యూనిఫామ్, కోర్స్ మెటీరీయల్ అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్రిని నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇంకోపక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ పొందిన తరువాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఇందు కోసం చాలా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు పొందే వీలు ఏర్పడుతుందన్నారు. ఈ అవకాశాలను రాష్ట్రంలోని యువత అందిపుచ్చుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరుచున్నామని ఆ ప్రకటనలో తెలియజేశారు. కోర్స్, శిక్షణా కేంద్రాల వివరాలకు ఈ లింక్ https://seedap.ap.gov.in/SEEDAP/CoursesInCenter.aspx..ను క్లిక్ చేయగలరు.. మరిన్ని వివరాలకు ౦0866-2571125, 80088 79191



# కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర ప్రారంభం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దక్షణాది రాష్ట్రాలలోని వివిధ నగరపాలక సంస్థలలో అభివృద్ధిని అధ్యాయనం చేయుటకు నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో నగరపాలక సంస్థ కార్పొరేటర్ల విజ్ఞాన యాత్రకై బయలుదేరిన బస్సును నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు.

సదరు బృందంలో 24 మంది వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ, 17 మంది తెలుగుదేశం కూటమి సభ్యులు, ఇరువురు కో-ఆప్టేడ్ మెంబర్లలతో పాటుగా యాత్ర సమన్వయకర్తలు బి. కరుణాకర్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రజియా షాబినా, పి. ఆర్. ఓ, ముగ్గురు సహాయక సిబ్బంది బృందంలో ఉన్నారు.

సదరు కార్పొ రేటర్ల బృందం 22వ తేదిన బెంగుళూరు మున్సిపల్ కార్పొరేషన్, 23వ తేదిన మైసూర్ మున్సిపల్ కార్పొరేషన్, 26వ తేదిన మధురై మున్సిపల్ కార్పొరేషన్, 28వ తేదిన నాగర్ కోయిల్ (కన్యాకుమారి) మున్సిపల్ కార్పొ రేషన్, 29వ తేదిన త్రివేండ్రం మున్సిపల్ కార్పొరేషన్, మే 3వ తేదిన కోచ్చి న్ నగరపాలక సంస్థలలో చేపట్టిన అభివృద్ధి, వివిధ ప్రాజెక్ట్ ల పరిశీలన, ఆయా నగరాలలో ప్రజలకు అందించు సంక్షేమ పథకముల అమలు విధానము తదితర అంశాలను అధ్యయనం చేయుదురు.

# జంక్షన్ల అభివృద్ధితో నగర కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పరిధిలోగల అన్ని జంక్షన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా రామవరప్పాడు రింగ్, టికిల్ రోడ్ మదర్ తెరిసా జంక్షన్, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, హెచ్ టి లైన్ రోడ్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామవరపాడు రింగు వద్ద అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ పరిశీలించారు. జంక్షన్ వద్ద గల ఫౌంటెన్, మన విజయవాడకు కొత్త అలంకరణ గా నిలిచిన యూనికాన్ ( రెక్కల గుర్రం ) నూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, హరితంతో నింపి, కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకొని అధికారులను ఆదేశించారు. మదర్ తెరిసా జంక్షన్ వద్ద జరుగుతున్న జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించి నగర పరిధిలో గల అన్ని జంక్షన్ లలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి సరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు, నిర్మాణ దశలో ఉన్న సివేజ్ ట్రాన్స్ఫర్ ప్లాంట్‌ను పరిశీలించి త్వరతగతిన పూర్తి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెచ్ టీ లైన్ రోడ్ ను పరిశీలించి, రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరిండెంట్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.




# సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో వేడుకగా గ్రాడ్యుయేషన్ డే







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో యూకేజీ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముఖ్య అతిధిగా చైర్మన్ సుధాకరరెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఉన్నత విద్య ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అవగాహన కలిగించారు. వారు మాట్లాడుతూ పిల్లల ముందు చదువు పట్ల జిజ్ఞాసని అంటే ఇష్టాన్ని కలిగించి కష్టపడి కాదు, ఇష్టపడి చదవాలన్న ఉద్దేశంతో ఘనంగా నిర్వహించే కార్యక్రమం గ్రాడ్యుయేషన్ డే అన్నారు. విద్యార్థి జీవితంలో ముఖ్యమైన మైలురాయి ప్రాథమిక విద్యను ముగించి ఉన్నత విద్యకు అడుగుపెట్టడం విజయానికి ఒక వేదిక అన్నారు. జీవన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడానికి, లక్ష్యాలను సాధించడానికి, ఆత్మవిశ్వాసం, ప్రోత్సాహంతో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే ధ్యేయంతో గ్రాడ్యుయేషన్ డేని నిర్వహిస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రతి విద్యార్థి జీవితంలో నిరంతరం చదవడం, నేర్చుకోవడం ఒక ప్రక్రియ అన్నారు. నిరంతరం చదువు కొనసాగించడం వలన ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కనకదుర్గ, సంధ్య, శ్రీదేవి, కనకలక్ష్మీ, నాగమణి, విజయలక్ష్మి, అనుష, గాయత్రి, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ నెంబర్ లాటరీ నిర్వహిస్తే కఠిన చర్యలు

## ఇకపై లాటరీ కొనసాగిస్తే నిర్వహాకులపై పీడీ యాక్ట్ నమోదుచేసి, నగర బహిష్కరణ చేస్తాం

### అవనిగడ్డ డీఎస్పీ టి.విద్యశ్రీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** సింగిల్ నంబర్ లాటరీ జూదం నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ డీఎస్పీ టి.విద్యశ్రీ స్పష్టం చేశారు. చల్లపల్లి పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో చల్లపల్లి సిఐ, స్పెషల్ టీమ్ ఆధ్వర్యంలో లాటరీ నిర్వహకులపై దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చల్లపల్లి ప్రాంతంలో లాటరీ జూదం నిర్వహిస్తున్న నిర్వాహకులు పసుపులేటి లీలాప్రసాద్, మహమ్మద్ మస్తాన్ (చినబాబు), ముచ్చు రామ సుబ్బారావు, పఠాన్ ఫరీద్ బాబా, మెండు వీరబాబు, కుంభా నాగ మల్లేశ్వరరావు(చమురు)లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. రూపాయికి 60 రూపాయలు ఇస్తామని ఆశ చూపి ప్రజల నుంచీ డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారనీ.. ఇందుకోసం కొంతమందిని నియమించుకున్నట్లు చెప్పారు. ఈ జూదంలో పేదలు, కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. తమ విచారణ అనంతరం 19 మందిపై కేసు నమోదు చేసి రెండు ఫోన్లు, 7900 నగదు, ఐదు లాటరీ పేపర్లను సీజ్ చేసి, అరెస్ట్ చేసిన ఆరుగురిపై గతంలో సింగిల్ నంబర్ లాటరీ కేసులతో పాటు క్రిమినల్ కేసులు ఉన్నందున మొవ్వ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉందనీ..మిగిలిన వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. సమావేశంలో చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పివిఎస్వీ.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పట్ల అత్యంత శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యంత శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, మెప్మా పిడి సాయిబాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం సిహెచ్ పద్మావతి లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికు– మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యంగా దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. కలెక్టర్ వేదిక దిగి దివ్యాంగుల దగ్గరికి వచ్చి వారి సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఆమేరకు కలెక్టరేట్లో 201 అర్జీలు అందాయి. **వాటిలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి..** పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగులు చెన్నకేశవుల రాజా సురేష్ చక్రాల కుర్చీలో తన తల్లి శివమ్మతో కలిసి మీకోసం అర్జీ పట్టుకుని రాగా జిల్లా కలెక్టర్ వేదిక నుండి క్రిందకు దిగివచ్చి అతనితో మాట్లాడి అతని సాధకబాధకాలు ఎంతో ఓపిగ్గా విన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనకు లంకపల్లి గ్రామంలో సర్వే నంబర్ 158/5 లో 60 సెంట్లు భూమి ఉందని అది గత 60 సం.లుగా తన స్వాధీనంలో ఉండేదని, ఇటీవల తన వదిన 10 మందితో కలిసి వచ్చి ఆ భూమిని ఆక్రమించుకుని దుక్కి దున్నించుకున్నారన్నారు. తమ పొలం జోలికి రాకుండా పోలీసు రక్షణ కల్పించాలని, వారి నుంచిప్రాణ రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మరికొంతమంది అర్జీదాలరులు తమకు న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552 300009, సైబర్ క్రైమ్ నివారణకు టోల్ ఫ్రీ నెంబర్ 1930, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి ఇన్, మహిళలు చిన్నారుల భద్రతకు శక్తి యాప్ ఉపయోగించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కరపత్రాలను, గోడపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పోషణ్ అభియాన్ 7 వ పౌష్టికాహార పక్షోత్సవం పేరుతో జిల్లా మహిళా శిశు అభివృద్ధి శాఖ రూపొందించిన గోడ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. మొదటి గర్భస్థ దశ నుండి 2 సంవత్సరాల వరకు 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించాలని, లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయాలని, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహారం లోపం నివారించాలని, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటుచేసుకునేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 20,768 అర్జీలు అందగా అందులో 19,509 అర్జీలు పరిష్కరించారని, ఇంకనూ 1259 అర్జీలు సకాలంలో పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగుపరుస్తాం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నగర కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు అన్నారు. నగర కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్‌తో కలసి సోమవారం రాయపాటి శ్రీరాములు మెమోరియల్ పార్క్, ఇండోర్ స్టేడియంలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాపిరాజు మీడియాతో మాట్లాడుతూ డివిజన్ లోని సిడింబి అగ్రహారంలో గల మున్సిపల్ పార్కును ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. డ్రైనేజ్ వ్యవస్థను మరింత మెరుగుపరుస్తామన్నారు. డివిజన్ లో ఇండోర్ స్టేడియం వర్షం వస్తే మునిగిపోతోందని స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేడియంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో మెరక చేయించడం జరుగు తోందన్నారు. నగరాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ వర్షం వస్తే డివిజన్ లోని రేవతి సెంటర్, బస్టాండ్ సెంటర్, జిల్లా కోర్టు తదితర సెంటర్లు పూర్తిగా మునిగిపోతున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయించి, కల్వర్టర్లు అవసరమైన చోట వేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు.

## భగవద్గీతకు యునెస్కో గుర్తింపు పై వీహెచ్‌పీ హర్షం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** భగవద్గీత అత్యుత్తమ వ్యక్తిత్వం వికాస గ్రంథం అని ప్రపంచంలోనే అత్యంత ప్రయోజకరమైన సాహిత్యం అని యునైటెడ్ నేషన్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ యునెస్కో ప్రకటించడం పట్ల తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు, విశ్వహిందూ పరిషత్ కృష్ణాజిల్లా మఠ మందిర్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మండలం పరిధిలోని వేకనూరు గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్రాన్స్ దేశంలో ప్యారి స్ నగరంలో 1945 నవంబర్ 16 వ తేదీన యునెస్కో అవిర్భించింది. ప్రపంచంలోనే విశిష్ట వ్యక్తులను, విశిష్ట సాహిత్యాన్ని, విశిష్ట గ్రంథాలను గుర్తించి వాటి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పే అంతర్జాతీయ విద్య, వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక సాంస్కృత సంస్థ యునెస్కో అని ఆయన తెలియ జేశారు. ఇన్నాళ్లు భగవద్గీత అంటే ఒక మత గ్రంథముగా ప్రపంచం భావిం చేది కానీ అది ఒక మత గ్రంథం కాదని అది ఒక వ్యక్తిత్వ వికాస గ్రంథం అని ప్రపంచానికి తేటతెల్లం చేసింది యునెస్కో సాక్షాత్తు భగవంతుడైన శ్రీకృష్ణ పరమాత్మ మానవ మనుగడకు మానవ జీవన వికాసానికి దిశా నిర్దే శం చేసిన సాహిత్యం భగవద్గీత. మనిషి ఎలా మాట్లాడాలో చెప్పింది భగవ ద్గీత అటువంటి భగవద్గీతను ప్రపంచమంతా గుర్తించే విధంగా ప్రకటన చేసిన యునెస్కో సంస్థకు విశ్వహిందూ పరిషత్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయానికి అవసరమైన యంత్రపరికరాలను సబ్సిడీపై అందచేయనున్నట్లు చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయిసింధు తెలిపారు. ట్రాక్టర్ పనిముట్లు, స్ప్రేయర్లు అవసరమైన వారు సబ్సిడీపై రైతు సేవా కేంద్రం ద్వారా వ్యవసాయ సహాయకుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999